# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 105 గుంటూరు, గురువారం 25- 12 - 2025 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


# స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనపై సీఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి, డిసెంబర్ 24 క్రైమ్ కౌంటర్ న్యూస్):** స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్య సాధన కోసం రూపొందించిన పది సూత్రాలను పది మిషన్లుగా స్వీకరించి పనిచేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. పాలనలో వేగాన్ని పెంచి, ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు ప్రతి ప్రభుత్వ శాఖ పనితీరును తెలిపే ప్రత్యేక సూచికలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. సచివాలయంలో ఇవాళ ఆయన స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు, పది సూత్రాల అమలుపై నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే అత్యంత ప్రాధాన్యతాం శమని స్పష్టం చేశారు. నైపుణ్యం పోర్టల్ ద్వారా ఉద్యోగాల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని సూచించారు. జీరో పావర్టీ మిషన్‌లో భాగంగా రాష్ట్రంలోని 30 లక్షల పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా కలిగే ప్రయోజనాన్ని అంచనా వేయాలని, ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు. నీటి భద్రతను కీలక మిషన్‌గా పరిగణించి, నీటి వనరుల సమర్థ వినియోగంపై దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు తెలిపారు. నీటి ఆడిట్ నిర్వహించాలని, వివాదాలకు తావులేకుండా చూడాలని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు సస్యశ్యామలంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకు పటిష్టమైన కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు.'మేడ్ ఇన్ ఆంధ్ర' బ్రాండ్‌ను ప్రపంచవ్యాప్తంగా ప్రోత్సహించాలని, అరకు కాఫీ తరహాలో రాష్ట్ర ఉత్పత్తులకు నాణ్యతతో కూడిన గుర్తింపు తీసుకురావాలని సీఎం సూచించారు. రవాణా వ్యయాన్ని తగ్గించేందుకు లాజిస్టిక్స్ మాస్టర్ ప్లాన్, స్వచ్ఛాంధ్ర కోసం సర్క్యులర్ ఎకానమీ, సాంకేతికత వినియోగంతో పౌర సేవలను సులభతరం చేయడం వంటి అంశాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


## బాహుబలి

## రాకెట్ ప్రయోగం సక్సెస్.. మోదీ రియాక్షన్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 24:క్రైమ్ కౌంటర్ న్యూస్):** శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం ప్రయోగించిన బాహుబలి రాకెట్ ఎల్‌వీఎం3-ఎం6 ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు చెందిన అధునాతన కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూ బర్డ్ బ్లాక్ 2 ను ఇస్రో విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశ పెట్టింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై దేశంలోని పలువురు ప్రముఖులు స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు,

2లో





## అక్కడ 3 రోజులు ఉంటే చాలు అలర్జీలు వస్తున్నాయి!

**డిసెంబర్ 24 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీలో ప్రమాదకర స్థాయికి చేరుకున్న వాయు కాలుష్యంపై కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జరిగిన ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఢిల్లీలోని ప్రస్తుత పరిస్థితులపై తన ఆందోళనను వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాజధాని నగరంలో గాలి నాణ్యత పడిపోవడం పట్ల ఆయన విస్మయం వ్యక్తం చేస్తూ, సామాన్యుల ఆరోగ్యానికి ఇది ఎంతటి ముప్పుగా మారిందో వివరించారు.

ఢిల్లీ పర్యటనకు వెళ్లాలంటేనే భయం వేస్తోందని, అక్కడి కాలుష్యం తన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని గడ్కరీ పేర్కొన్నారు. "నేను ఢిల్లీలో కేవలం మూడు రోజులు ఉంటే చాలు, నాకు వెంటనే అలర్జీలు వస్తున్నాయి" అని ఆయన తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకున్నారు. రాజధానికి వెళ్లాల్సిన ప్రతిసారీ.. అక్కడికి వెళ్లాలా వద్దా అని ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, పొల్యూషన్ అంత భయంకరంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

నగరంలో పెరుగుతున్న కాలుష్య కారకాలపై గణాంకాలను వివరిస్తూ, ఢిల్లీ-(నేషనల్ క్యాపిటల్ రీజియన్) ప్రాంతంలో నమోదవుతున్న మొత్తం

2లో

## జ్వరంతో ఇబ్బంది,,,,అన్ని కార్యక్రమాలు రద్దు చేసుకున్న జగన్

**డిసెంబర్ 24 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. వైఎస్ జగన్ జ్వరంతో ఇబ్బంది పడుతున్నారు. దీంతో వైద్యుల సూచన మేరకు బుధవారం రోజు పాల్గొనాల్సిన అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు. ఈ విషయాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించింది. ఎక్స్ వేదికగా వైసీపీ ట్వీట్ చేసింది. మరోవైపు వైఎస్ జగన్ ప్రస్తుతం పులివెందుల పర్యటనలో ఉన్నారు.

ఈ పర్యటనలో భాగంగా షెడ్యూల్ ప్రకారం.. వైఎస్ జగన్ బుధవారం రోజున ఇడుపులపాయలో జరిగే ప్రార్థనల్లో పాల్గొనాల్సి ఉంది. అలాగే బుధవారం మధ్యాహ్నం నుంచి పులివెందులలోని క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించాల్సి ఉంది. అయితే వైఎస్ జగన్ జ్వరం బారిన పడటంతో ఈ కార్యక్రమాలను అన్నింటినీ రద్దు చేసుకున్నారు. మరోవైపు క్రిస్మస్ సందర్భంగా గురువారం రోజున పులివెందుల చర్చిలో జరిగే ప్రార్థనలకు వైఎస్



జగన్ హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి.

పులివెందుల పర్యటనలో భాగంగా మంగళవారం రోజున వైఎస్ జగన్.. కార్యకర్తలు, ప్రజలతో సమావేశమయ్యారు. మంగళవారం సాయంత్రానికి పులివెందులకు చేరుకున్న వైఎస్ జగన్‌కు.. వైసీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పేరుపేరునా అందరినీ పలకరించిన వైఎస్ జగన్.. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలను జగన్ దృష్టికి తీసుకొచ్చారు. వారికి పరిష్కారం చూపిస్తామని జగన్ భరోసా ఇచ్చారు. మరోవైపు వైఎస్ జగన్ పులివెందుల వస్తున్నారనే సమాచారంతో వైసీపీ అభిమానులు, కార్యకర్తలు, నేతలు పెద్దఎత్తున పులివెందుల క్యాంప్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంగణం అంతా జగన్ నినాదాలతో మార్మోగింది.

**ఇస్రోకు వైఎస్ జగన్ శుభాకాంక్షలు..**

మరోవైపు ఇస్రో ప్రయోగం విజయవంతం కావటంతో వైఎస్ జగన్ ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలియజేశారు. ఇస్రో బ్లూబర్డ్ బ్లాక్ - 2 మిషన్ విజయవంతమైన నేపథ్యంలో ఇస్రోతో పాటుగా ఈ ప్రయోగంలో భాగస్వామ్యులైన శాస్త్రవేత్తల బృందానికి అభినందనలు తెలియజేస్తున్నట్లు వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. నిర్దేశిత కక్షలోకి ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రవేశపెట్టడం.. భారతదేశానికి గర్వకారణమని కొనియాడారు. ఇది భారతీయ శాస్త్రవేత్తల నైపుణ్యానికి నిదర్శనమని కొనియాడారు. యావత్ దేశానికి స్ఫూర్తిగా నిలుస్తున్న ఇస్రో శాస్త్రవేత్తలకు, ఇంజనీర్లకు సెల్యూట్ చేస్తున్నానంటూ జగన్ ట్వీట్ చేశారు.

## వృద్ధురాలు నాగేశ్వరమ్మకు పవన్ హామీ

**డిసెంబర్ 24 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఈరోజు గుంటూరు జిల్లా ఇప్పటం గ్రామాన్ని సందర్శించారు. మూడేళ్ల క్రితం ఇచ్చిన హామీ మేరకు అక్కడ నివసిస్తున్న వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మను ఆయన కలిశారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న పవన్ కల్యాణ్, ఆప్యాయంగా ఆమెను ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరమ్మకు రూ.50 వేల ఆర్థిక సహాయం అందిస్తానని, ఆమె మనవడి విద్య కోసం మరో రూ.లక్ష అందజేస్తానని పవన్ కల్యాణ్ ప్రకటించారు. అంతేకాదు తన జీతం నుంచి ప్రతి నెలా రూ.5 వేల సాయం చేస్తానని హామీ ఇచ్చారు. "నాలుగు రోజులుగా రావాలనుకున్నాను కానీ అధికారిక పనుల వల్ల వీలుకాలేదు. ఈరోజు మాత్రం మీకిచ్చిన మాట నిలబెట్టుకోవడానికి అన్ని పనులు వాయిదా వేసుకుని వచ్చాను అంటూ పవన్ భావోద్వేగంగా మాట్లాడారు. 2022 నవంబర్‌లో పవన్ కల్యాణ్ ఇప్పటం గ్రామాన్ని సందర్శించిన సంగతి తెలిసిందే. జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ కోసం భూములు ఇచ్చిన గ్రామస్తుల ఇళ్లు అప్పటి వైసీపీ ప్రభుత్వ



హయాంలో రోడ్డు విస్తరణ పేరుతో కూల్చివేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఆ సమయంలో నాగేశ్వరమ్మ పవన్ కల్యాణ్‌ను కలిసి, ఎన్నికల్లో గెలిచిన తర్వాత తన ఇంటికి రావాలని కోరగా ఆయన మాటిచ్చారు. 2024 ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అధికారంలోకి రావడంతో పవన్ కల్యాణ్ తన మాటను నిలబెట్టుకుంటూ ఇప్పటం గ్రామానికి వచ్చారు. ఇది ఆయన రాజకీయ జీవితానికి మాత్రమే కాదు, వ్యక్తిగత విలువలకు కూడా నిదర్శనంగా నిలిచిందని గ్రామస్తులు అంటున్నారు.

## రుషికొండ ప్యాలెస్ వినియోగంపై సబ్ కమిటీ భేటీ



**డిసెంబర్ 24 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విశాఖలోని రుషికొండ ప్యాలెస్ వినియోగంపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ మూడవ సమావేశం ఈరోజు జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేశ్, పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ, ఏపీటీఏ సీఈఓ ఆమ్రపాలి, పర్యాటక శాఖ అధికారులు పాల్గొన్నారు. మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి వర్చువల్‌గా చేరారు. ప్యాలెస్‌ను హాస్పిటాలిటీ ఇండస్ట్రీ కోసం వినియోగించాలా అనే అంశాన్ని పరిశీలించామని పయ్యావుల తెలిపారు. హోటల్ కోసం అదనపు స్థలం కావాలని కొందరు అడిగారని చెప్పారు. రుషికొండ కింద ఉన్న 9 ఎకరాల్లో 7 ఎకరాలు సీఆర్ జెడ్ నిబంధనల పరిధిలోకి వస్తాయని, అందులో ఎలాంటి

2లో

## మెడికల్ కాలేజీల విషయంలో వెనక్కి తగ్గేదే లేదు: చంద్రబాబు

**అమరావతి, డిసెంబర్ 24 క్రైమ్ కౌంటర్ న్యూస్):** పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం విషయంలో వెనక్కి తగ్గేదే లేదని సీఎం చంద్రబాబు అధికారులను సూచించారు. దేశవ్యాప్తంగా పీపీపీ విధానం అమలులో ఉందని, టెండర్స్ ప్రక్రియపై బిడ్డర్స్‌తో సంప్రదింపులు జరపాలన్నారు. ఆదోని మెడికల్ కాలేజీపై ముందుకొచ్చిన సంస్థతో ఒప్పందం చేసుకోవాలని అధికారుల ను ఆదేశించారు. కాలేజీ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచిం చారు.

## ఏపీకి వస్తున్న పెట్టుబడులపై కేసీఆర్ వ్యాఖ్యలను తప్పుబట్టిన పార్థసారథి



**డిసెంబర్ 24 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ గురించి, ఏపీకి వస్తున్న పెట్టుబడుల గురించి కేసీఆర్ మాట్లాడిన తీరు అభ్యంతరకరమని మండిపడ్డారు. భాష, యాస, ప్రాసలపై పట్టు ఉ

2లో

## అక్కడ 3 రోజులు ఉంటే చాలు అలర్జీలు వస్తున్నాయి!

కాలుష్యంలో 40 శాతం రవాణా రంగం నుంచే వస్తోందని గడ్కరీ వెల్లడించారు. వాహనాల నుంచి వెలువడే పొగ రాజధాని గాలిని విషతుల్యం చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. రవాణా శాఖ మంత్రిగా ఈ సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని, శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడమే దీనికి మార్గమని ఆయన అభిప్రాయపడ్డారు.

కాలుష్యాన్ని తగ్గించే క్రమంలో ఎలక్ట్రిక్ వాహనాలు, గ్రీన్ హైడ్రోజన్ మరియు ప్రత్యామ్నాయ ఇంధనాల వైపు ప్రజలు మళ్లాలని నితిన్ గడ్కరీ పిలుపునిచ్చారు. భవిష్యత్తులో రవాణా రంగం పూర్తిగా పర్యావరణ హితంగా మారితే తప్ప, ఢిల్లీ వంటి మెట్రో నగరాల్లో శ్వాస పీల్చుకోవడం సాధ్యం కాదని హెచ్చరించారు. ప్రభుత్వం చేపడుతున్న మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, ప్రజల భాగస్వామ్యం కూడా ఉంటేనే ఈ కాలుష్య రక్కసి నుంచి బయటపడగలమని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## బాహుబలి రాకెట్ ప్రయోగం సక్సెస్.. మోదీ రియాక్షన్

విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తమ ఎక్స్ ఖాతాల వేదికగా వేర్వేరుగా స్పందించారు.ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతదేశ యువత శక్తితో.. మన అంతరిక్ష రంగం మరింత అభివృద్ధి చెందుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది ప్రభావవంతంగా మారుతోందని ఆయన ఆకాంక్షించారు. ఎల్‌వీఎమ్ 3 నమ్మకమైన హెవీ లిఫ్ట్ పనితీరును కనబరుస్తుందన్నారు. గగన్‌యాన్ వంటి భవిష్యత్ మిషన్ల కోసం బలమైన పునాదులు వేస్తున్నామని తెలిపారు. అలాగే వాణిజ్య ప్రయోగ సేవలను సైతం విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచ భాగస్వామ్యంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఇది భవిష్యత్తు తరాల సామర్థ్యంతోపాటు స్వావలంబను మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు.

## ఏపీకి వస్తున్న పెట్టుబడులపై కేసీఆర్ వ్యాఖ్యలను తప్పుబట్టిన పార్థసారథి

ందని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే కుదరదని అన్నారు. విజయవాడ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఏపీకి వస్తున్న పెట్టుబడులపై మీకు ఏవైనా అనుమానాలు ఉంటే వాటిని పారదర్శకంగా మీకు చూపిస్తామని కేసీఆర్ కు పార్థసారథి సూచించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టిన వారు తెలంగాణలో కూడా పెట్టుబడులు పెట్టారని చెప్పారు. రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలనేదే తమ ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని ఈ విషయాన్ని ఆయన ఎన్నోసార్లు చెప్పారని గుర్తు చేశారు. ఐదేళ్ల వైసీపీ విధ్వంసం నుంచి అమరావతిని అభివృద్ధి చేస్తుంటే మీరు ఇలా మాట్లాడటం తగదని అన్నారు.

## రుషికొండ ప్యాలెస్ వినియోగంపై సబ్ కమిటీ భేటీ

నిర్మాణం జరపరాదని స్పష్టంచేశారు.ఇక ప్యాలెస్ చివరి రెండు బ్లాక్‌లు ప్రజలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు, టూరిజం అవసరాలకు ఉంచబడతాయని తెలిపారు. తాజ్ గ్రూప్, లీలా హొటల్ గ్రూప్, అట్మాస్పియర్ కోర్ వంటి గ్రూపులు ప్రాజెక్టుల కోసం ముందుకు వచ్చాయని పయ్యావుల వెల్లడించారు. రుషికొండ నిర్మాణాలపై మళ్లీ రెండు ఫ్లోర్లు వేసుకునే అవకాశం ఉందని తెలిపారు

## ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు






**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** క్రోసూరు మండలం నాగవరం గ్రామంలో ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమాన్ని నిర్వహించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రజల సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకుని సమస్య పరిష్కారమయ్యేలా అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే.ప్రతి సమస్య పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలని ఆదేశించిన ఎమ్మెల్యే.గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించిన ఎమ్మెల్యే.గ్రామానికి మండలాధికారులను పిలిచి అక్కడే సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తున్నామన్న ఎమ్మెల్యే.కార్యక్రమంలో ఎమ్మార్వో నాగరాజు, ఎండిఓ జి. రవికుమార్, మండల పార్టీ అధ్యక్షులు జనసేన పెదకూరపాడు నియోజకవర్గ నాయకులు ఎర్రంశెట్టి రామకృష్ణ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అద్దంకిలో మంత్రిని కలిసిన 108 సభ్యులు!



**అద్దంకి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** పట్టణంలోని కామేపల్లి కళ్యాణ మండపం నందు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను 108 బాపట్ల జిల్లా కార్యదర్శి హరిబాబు ఆధ్వర్యంలో పలువురు సభ్యులు బుధవారం కలసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. తమకు 4 వేల రూపాయలు అదనపు వేతనం చెల్లిస్తామని చెప్పినప్పటికీ అది అమలు కావటం లేదని హరిబాబు మంత్రి దృష్టికి వెళ్లారు. ఐదు నుంచి పది సంవత్సరాల పూర్తి చేసుకున్న ఉద్యోగస్తులకు స్లాబ్ అప్డేట్ చేయకపోగా కొందరికి స్లాప్ తగ్గించడం తగ్గిస్తున్నారని హరిబాబు తెలియజేశారు. వెహికల్ మరమ్మత్తులకు సిబ్బంది వెళ్ళినప్పుడు అటెండెన్స్ వేయటంలేదని హరిబాబు మంత్రికి చెప్పారు. సమస్యను త్వరలోనే పరిష్కరించి న్యాయం చేస్తానని మంత్రి రవికుమార్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, కోటేశ్వరరావు క్రాంతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



దైవజనులకు ప్రతి నెల 5000 రూపాయలు పారితోషకము ఇస్తున్నటువంటి ప్రభుత్వము ఆగిపోయిన 12 నెలల పారితోషకాన్ని ఒకేసారి 60,000 రూపాయలు దైవసేవకుల ఖాతాలలో జమ చేయటం సంతోషకరమని పాస్టర్ జగన్ పాల్ తెలియజేశారు. ఈ సందర్భంగా పాస్టర్ జగన్ పాల్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము చేస్తున్న మంచి పనులను కొనియాడారు. ఇంకా ఈ ప్రభుత్వానికి దేవుడు దైవ దీవెనలు అనుగ్రహించాలని దైవసేవకులు అందరూ ప్రార్థిస్తున్నామని తెలియజేశారు. క్రైస్తవులకు ముఖ్య పండుగ అయినటువంటి క్రిస్మస్ సందర్భంగా ఇంత మంచి పని చేసినటువంటి కూటమి ప్రభుత్వానికి, గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, టి.డి.పి రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఈటె స్వామిదాస్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పల్నాడు జిల్లా తెదేపా ఉపాధ్యక్షురాలుగా ముంతాజ్

**: క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా న్యూస్ :** పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షురాలుగా మైనారిటీ మహిళ నేత పల్నాడు తెదేపా జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పెదకూరపాడు గ్రామానికి చెందిన షేక్ ముంతాజ్ ను బుధవారం తెలుగుదేశం పార్టీ అధిష్టానం నియమించింది ఈ సందర్భంగా పలువురు మైనారిటీ సోదరులు కార్యకర్తలు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ముంతాజ్ మాట్లాడుతూ నాపై ఈ బాధ్యత పెట్టిన పార్టీ అధిష్టానానికి చంద్రబాబు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ పల్నాడు జిల్లాలో ముఖ్యంగా మైనారిటీలలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు



## క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు... కరణం



**క్రైమ్ కౌంటర్ రిపోర్టర్** చీరాల: క్రిస్మస్ సందర్భంగా చీరాల మాజీ శాసన సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కరణం వెంకటేష్ బాబు శుభాకాంక్షలు తెలిపారు.క్రిస్మస్ పర్వదినం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల మరియు చీరాల నియోజకవర్గ క్రైస్తవ సోదర సోదరీమణులు అందరికీ కరణం బలరాం మరియు వెంకటేష్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని కరణం బలరాం పేర్కొన్నారు. తద్వారా, మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారని చెప్పారు. దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి దాతృత్వం, త్యాగాలకు జీసస్ బాటలు వేశారని తెలిపారు. క్రీస్తు బోధనలు మనుషులందరినీ ఎప్పటికీ సన్మార్గంలో నడిపిస్తాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కరణం వెంకటేష్ బాబు పేర్కొన్నారు.

## క్రైస్తవ సోదరీ సోదరీమణులకు, ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

### మద్దులూరి మాలకొండయ్య



**క్రైమ్ కౌంటర్ రిపోర్టర్** చీరాల: చీరాల నియోజకవర్గంలోని క్రైస్తవ సోదర సోదరీమణులకు, ప్రజలకు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని పేర్కొంటూ, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో ముందుకు సాగాలని, పండుగ స్ఫూర్తి సమాజమంతటా విస్తరించాలని ఆయన కోరారు.

## పెదకూరపాడు ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన గంగారావు



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం :** క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరీ, సోదరులతో పాటు పండుగ జరుపుకునే ప్రతి ఇంట్లో సుఖ సంతోషాలు, ఆనందపు కాంతులు వేదజల్లాలని కోరుకుంటూ పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ క్రిస్మస్ అడ్వాన్స్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం గ్రామానికి చెందిన గుంజ గంగారావు . విశ్వ మనవాళిక తన ప్రేమ తత్వంతో వెలుగులు పంచిన కరుణామయుడైన ప్రేమమూర్తి క్రిస్మస్ పండుగ నాడు మనిషి రూపంలో మన మధ్యకు రావటం ఆనందదాయకమని పేర్కొన్నారు. గురువారం పండుగను జరుపుకునే ప్రతి ఒక్క కుటుంబంలో సుఖ సంతోషాలు ఉండాలని గంగారావు ఆకాంక్షించారు.

# తెదేపా పార్లమెంట్ కమిటీలో పర్చూరుకు కీలక పదవులు

## -నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి



**పర్చూరు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** బాపట్ల పార్లమెంట్ పరిధిలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు.తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ కమిటీలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫారసు మేరకు పర్చూరు నియోజకవర్గానికి ప్రాధాన్యత కల్పిస్తూ పలువురికి కీలక బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు నక్కల రాఘవ (కడవకుదురు) ను బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా, రావిపాటి సీతయ్య (పోలూరు) ను పార్లమెంట్ ఉపాధ్యక్షుడిగా, సయ్యద్ ఆజాద్ (చిన్నగంజాం) ను పార్లమెంట్ అధికార ప్రతినిధిగా, కాకోలు వెంకటేశ్వర్లు (మార్టూరు) ను పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా, సుధారాణి (నాగులపాలెం) ను పార్లమెంట్ కార్యదర్శిగా పార్టీ అధిష్టానం నియమించింది.నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులకు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలన్నారు. పార్టీ అధిష్టానం అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ పార్టీకి మరింత బలం చేకూర్చాలని సూచించారు.అలాగే పదవులకు వన్నె తీసుకొచ్చేలా ప్రజల్లో విశ్వాసం పెంచే కార్యక్రమాలు చేపట్టాలని, పార్టీ అభ్యున్నతికి నిరంతరం కృషి చేయాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా అన్ని సమిష్టిగా పనిచేయాలని ఆయన సూచించారు.పర్చూరు నియోజకవర్గానికి పార్లమెంట్ కమిటీలో కీలక ప్రాతినిధ్యం లభించడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిందని కార్యకర్తలు అభిప్రాయపడ్డారు.

# ఒంగోలు మెప్మా పీడీ శ్రీహరి బదిలీ!




**ఒంగోలు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** మెప్మా పిడి శ్రీహరిని బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఇటీవల కాలంలో మెప్మాలో నిధులు గోల్మాల్ పై భారీ ఎత్తున అభియోగాలు రావటం, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కూడా ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకొని ఎంక్వయిరీ వేయటం జరిగింది. మెప్మా విషయమై ప్రతిపక్షాలు కూడా రాద్ధాంతం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యం లో శ్రీహరిని బదిలీ చేయటం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతానికి ఇంచార్జ్ పిడి గా బాపట్ల జిల్లాకు చెందిన ఆనంద సత్యాపాల్ ను నియమించారు. కొత్త పిడి ను నియమించే వరకు ఆనంద సత్య పాల్ ఇంచార్జ్ గా కొనసాగునున్నారు.

# వాక్ ఫర్ జీసస్ మినిస్ట్రీ వ్యవస్థాపకులు కే.సువర్ణ బాబు

**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇంచార్జ్:** క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియచెప్పు సెమీ క్రిస్మస్ సందర్భంగా నూతన వస్త్ర బహుకరణ, వినుకొండ మండలం చాటరగడ్డ పాడు గ్రామం బట్టీలు దగ్గర విధవరాన్లకు, వితంతువులకు, వృద్ధులకు చీరల పంపిణీ వాక్ పర్ జీసస్ మినిస్ట్రీస్ వైటీవీ అధినేత కే సువర్ణ బాబు చీరలు పంపిణీ చేసి ఉన్నాడు ఈ సందర్భంగా సువర్ణ బాబు మాట్లాడుతూ ప్రభువైన ఏసుక్రీస్తు మానవ రూపంలో జన్మించి రక్షకుడిగా వచ్చాడు ఈ చీరల బహుకరణ స్పాన్సర్ చేసిన వారు కుంపటి రత్తయ్య మాజీ సర్పంచ్ పెద్ద కుమారుడు కుంపటి కిరణ్ లక్ష్మి వాక్ ఫర్ జీసస్ మినిస్ట్రీ కి సహాయం చేసి ఉన్నారు ఈ సందర్భంగా బట్టీల యజమాని రోడ్డకోటి రెడ్డి ఇలాంటి మంచి ఇలాంటి కార్యక్రమాలు ఇంకా దేవుడు సువర్ణ బాబుకు చేయటానికి సహకరించాలని సహాయపడాలని దేవుడు మినిస్ట్రీ ఆశీర్వదించు గాక అని తెలియచెప్తూ వారి పరిచర్యను దీవించు గాక అని తెలియపరుస్తూ వాక్ ఫర్ జీసస్ మినిస్ట్రీస్ వైటీవీ అధినేత కే సువర్ణ బాబు మినిస్ట్రీస్ సహాయం చేసిన వారి కుటుంబాన్ని దేవుడు ఆశీర్వదించాలని వాడు కుటుంబం ఎల్లవేళలా



సురక్షితంగా ఉండాలని వారి గురించి ప్రార్ధన చేసి నూతన వస్త్రములు బహుకరించాయి దేవునికి మహిమ కలుగును గాక ఆమెన్!






**క్రైమ్ కౌంటర్ న్యూస్ ... కొలిమిగుండ్ల** నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండల కేంద్రమైన కొలిమిగుండ్ల ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ప్రజలకు అందరికీ కేవలం 5రూపాయలకే మరియు 10రూపాయలకు జొన్న రొట్టె విక్రయిస్తూ పేద ప్రజల ఆకలి తీరుస్తూ నూతన బ్రాంచ్ ను ప్రారంభించిన బి శ్రీనివాస్ రెడ్డి ఎరు సోముల వలి

# క్రీస్తు ప్రేమ మార్గం అనుసరణీయం



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** ఏసుక్రీస్తు చూపిన దయ, ప్రేమ మార్గం ప్రతి ఒక్కరికీ అనుసరణీయమని జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యదర్శి అర్తిమళ్ల రమేష్ అన్నారు. దైవ కృప పెదకూరపాడు మండల పాస్టర్ ఫెలోషిప్ అధ్వర్యంలో బుధవారం పెదకూరపాడు సామాజిక ఆరోగ్యకేంద్రంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కేకు



కోసి, కొవొత్తులు వెలిగించి శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, సోదర భావం, త్యాగం వంటి విలువలను సమాజానికి గుర్తు చేస్తుందన్నారు. వైద్య సిబ్బంది, రోగులు, ప్రజల మధ్య ఆసుపత్రిలో వేడుకలు నిర్వహించటం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఫాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు ప్రకాష్, ఫాస్టర్లు నిర్మలరావు, ట్రెజరర్ క్రీస్తుదాసు, బాబురావు, ఎలీషా, తిమోతి, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# స్వస్థ హాస్పటల్ నందు ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు



**ఒంగోలు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సాయి తేజ గుంటూరులో నూతనంగా ఏర్పాటు చేసిన స్వస్థ హాస్పటల్ నందు బుధవారం రాత్రి జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన క్రిస్మస్ కేకును కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభు యేసుక్రీస్తు మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు. ప్రేమ, కరుణ, శాంతి బైబిల్ యొక్క ముఖ్య ఉద్దేశమని డాక్టర్ సాయి తేజ తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ హర్ష, సుధీర్, లిల్లీ, నిస్సి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రవీణ్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** క్రోసూరు మండలానికి మంజూరైన చెక్కులను నాగవరం లో జరిగిన ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమంలో పంపిణీ చేసిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్
క్రోసూరు మండలంలో 20 మందికి మంజూరైన 11,00,139 రూపాయల చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే. పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసాగా నిలుస్తుందని పెదకూరపాడు ఎమ్మెల్యే. అనారోగ్య పరిస్థితుల్లో అప్పులు చేసి వైద్యం చేపించుకున్న వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతగానో అండగా



నిలుస్తున్నారన్న ఎమ్మెల్యే. సీఎం సహాయ నిధి ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# టికెట్ రేట్లు.. కొత్త విధానం తెస్తున్నాం: కందుల దుర్గేశ్

సినిమా టికెట్ల హేతుబద్ధీకరణపై ఏర్పాటైన కమిటీ సమావేశం అనంతరం మంత్రి కందుల దుర్గేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటివరకు సినిమా బడ్జెట్ ప్రకారం టికెట్ రేట్లు పెంచుతున్నారని, ఇకపై ఆ పద్ధతిని మార్చి, ఒక కొత్త విధానాన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు. అన్ని సినిమాలకు కేటగిరీ ప్రకారం సమానంగా టికెట్ రేట్లు పెంచే విధానాన్ని పరిశీలిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# సినిమా



## "టికెట్ రేట్ కంటే పాప్ కార్న్ రేట్ ఎక్కువ అయింది.."

సినిమా టికెట్ రేట్లతో పోలిస్తే థియేటర్లలో పాప్‌కార్న్, కూల్‌డ్రింక్స్ ధరలే ఎక్కువగా ఉన్నాయన్న అభిప్రాయం ఇటీవలి కాలంలో సినిమా ప్రేక్షకుల నుంచి వినిపిస్తోంది. ఒక మధ్యతరగతి కుటుంబం సినిమా చూడాలంటే టికెట్‌తో పాటు ఇతర ఖర్చులు కలిపి ఒక్కొక్కరిపై కనీసం రూ.500 వరకు ఖర్చవుతోందని సినీ అభిమానులు వాపోతున్నారు. ఈ పరిస్థితుల్లో థియేటర్లకు వెళ్లడం కష్టమవుతోందన్న ఆవేదన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో, ఇదే అంశంపై సినీ దర్శకుడు తేజ కూడా స్పందించారు. టికెట్ రేట్ల కంటే థియేటర్లలో పాప్‌కార్న్, ఇతర ఆహార పదార్థాల ధరలే ఎక్కువగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.

థియేటర్లలో వాస్తవంగా ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తేజ అన్నారు. సినిమా టికెట్ రేట్లు, షూటింగ్ ప్రోత్సాహకాలకు సంబంధించి ఏపీ ప్రభుత్వం గురువారం సమావేశం నిర్వహించింది. సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశానికి తేజతో పాటు పలువురు పంపిణీదారులు, సినిమా రంగ ప్రతినిధులు హాజరయ్యారు.

టికెట్ రేట్లపై సమగ్ర చర్చ

ఏపీలో సినిమా షూటింగ్‌లకు ఇస్తున్న రాయితీలు, ఇప్పటి వరకు అమలులో ఉన్న జీఓలు, భవిష్యత్‌లో తీసుకోవాల్సిన నిర్ణయాలపై ఏపీ ప్రభుత్వం ఒక అంతర్గత సమావేశాన్ని నిర్వహించుకుంది. టికెట్ రేట్ల పెంపుపై కోర్టుల తీర్పులు, తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై కూడా చర్చించింది. ఈ సమావేశానికి హెూంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, న్యాయశాఖ కార్యదర్శి, ఎఫ్‌డీసీ అధికారులు, సినీ నిర్మాతలు, ఎగ్జిబిటర్లు, డైరెక్టర్ లు హాజరయ్యారు.

ఒకే జీఓపై నిర్ణయం

ఈ సమావేశం అనంతరం మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, ప్రతి సినిమాకు టికెట్ రేట్లు పెంచడం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. టికెట్ రేట్లకు సంబంధించి ఒకే జీఓ ఉండేలా నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. పెద్ద బడ్జెట్ సినిమాల్లో ఆర్టిస్టుల రెమ్యునరేషన్ అంశంపైనా చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని.మంత్రి తెలిపారు. డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలతో విడిగా సమావేశాలు నిర్వహించి సినిమా పరిశ్రమ సమస్యలను విని పరిష్కారం చూపుతామని అన్నారు దుర్గేష్. తెలుగు సినిమా పాన్ వరల్డ్ స్థాయికి ఎదిగిందని, వేల కోట్ల బడ్జెట్‌లతో సినిమాలు రూపొందుతున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం

సినిమా షూటింగ్‌లకు ప్రోత్సాహం, టికెట్ రేట్ల అంశాలపై జరిగిన ఈ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన సినీ దర్శకుడు తేజ, థియేటర్లలో ప్రస్తుతం ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. టికెట్ రేట్లతో పోలిస్తే పాప్‌కార్న్, ఇతర ఆహార పదార్థాల ధరలే ఎక్కువగా ఉండటం ప్రేక్షకులను థియేటర్లకు దూరం చేస్తోందని అన్నారు. ఓటిటి వేదికలు, పైరసీ కారణంగా సినిమా పరిశ్రమకు గణనీయమైన నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. పరిశ్రమ వైపు నుంచి తమ అభిప్రాయాలను స్పష్టంగా ప్రభుత్వం ముందు ఉంచామని, తెలుగు సినిమా ప్రపంచ స్థాయిలో మరింత గుర్తింపు పొందేలా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తేజ అభిప్రాయపడ్డారు





## వారానికి ఇవి 2 పచ్చిగానే నమిలి తింటే.. జీవితంలో క్యాన్సర్ రాదట!

క్యారెట్లు తినడం ఆరోగ్యానికి మంచిదన్న సంగతి అందరికీ తెలిసిన విషయమే. వారానికి కనీసం రెండుసార్లు క్యారెట్లు తినడం వల్ల తీవ్రమైన వ్యాధుల నుంచి దూరంగా ఉండవచ్చని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. క్యారెట్లను సలాడ్ల నుంచి జ్యూస్‌ల వరకు అనేక విధాలుగా తినవచ్చు. ముఖ్యంగా శీతాకాలంలో క్యారెట్లు తాజా కూరగాయలు, పండ్లతో పాటు తక్కువ ధరకే లభిస్తాయి. కాబట్టి ఈ కాలంలో తాజా క్యారెట్లను తినడం చాలా సులువు. ఇవి తినడానికి రుచికరంగా కూడా ఉ ంటాయి. ఆరోగ్యానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.

కొలొరెక్టల్ క్యాన్సర్‌ను నివారించడంలో క్యారెట్లు భేష్

కొంతమంది తాజా క్యారెట్లను పచ్చిగా తింటారు. మరికొందరు వాటిని వివిధ వంటలలో తయారు చేసి తింటారు. ప్రత్యేకత ఏమిటంటే మీరు ఈ క్యారెట్లను ఎలా తిన్నా, అవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇటీవలి అధ్యయనం ప్రకారం.. వారానికి 2 నుండి 4 పచ్చి క్యారెట్లు తినడం వల్ల కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రమాదాన్ని దాదాపు 17 శాతం తగ్గించవచ్చుట. కొలొరెక్టల్ క్యాన్సర్ అనేది పెద్దప్రేగు లేదా పురీషనాళంలో ప్రారంభమయ్యే క్యాన్సర్. ఇది సాధారణంగా పాలిప్స్ అని పిలువబడే పెరుగుదలల వల్ల సంభవిస్తుంది.

క్యారెట్లలో కెరోటినాయిడ్లు, లుటిన్ వంటి సమ్మేళనాలు ఉంటాయి. వీటిని వారానికి కనీసం రెండుసార్లు తీసుకోవడం పాలిప్స్ పేగుల్లో ఏర్పడకుండా నిరోధిస్తుంది. క్యారెట్లు శరీర రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి. వాటి శోథ నిరోధక లక్షణాల కారణంగా అవి రక్త నాళాలపై ఒత్తిడిని తగ్గిస్తాయి. విటమిన్ కె, విటమిన్ బి6 వంటి ఇతర పోషకాలకు మంచి మూలం. వీటిలోని బీటా-కెరోటిన్ రేచీకటి, కంటి సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. అయితే క్యారెట్లతో తయారు చేసిన స్వీట్లు లేదా ఇతర ఆహారాలను తినడం కంటే పచ్చి క్యారెట్లు తినడం ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులోని ఫైబర్ కంటెంట్ కారణంగా వీటిని ఎక్కువగా తినడం వల్ల జీర్ణ సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి తినేటప్పుడు జాగ్రత్తగా ఉండటం మంచిది.



## వీటి పేరు ఏంటో తెలుసా..?

ఆరోగ్యంపై శ్రద్ధ ఉన్నవాళ్లు తప్పకుండా ఫ్రూట్స్ ఇష్టపడతారు. రోజుకో ఆపిల్ తినండి అని కొందరు చెబితే.. మరికొందరు మన ప్రాంతంలో దొరికే జామ కాయ అంతకంటే మంచిది అని సలహా ఇస్తారు. అయితే ఏది ఏమైనా పండ్లు మన ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిలో ఉండే విటమిన్లు , ఖనిజాలు, ఫైబర్ శరీరానికి ఎంతో అవసరము. వీటిని నిత్యం తీసుకోవటం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగటంతో పాటు జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇవి శరీరానికి కావలసిన శక్తిని ఇవ్వటంతో పాటు చర్మం , గుండె , కళ్ల ఆరోగ్యాన్ని కాపాడుతాయి.ఏ పండు దేనికి పనిచేస్తుంది ఆపిల్ గుండెకి మేలు చేస్తే.. అరటిపండు తినటం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. నారింజలో విటమిన్ %జ% ఉండటం వల్ల రోగనిరోధకశక్తి పెరుగుతుంది. పండ్లలో రారాజు మామిడిలో విటమిన్ %ూ, జ% పుష్కలంగా ఉంటాయి. బొప్పాయి తినటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది , ద్రాక్షలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉన్నాయని చెబుతారు వైద్యులు , డైటీషియన్లు. అందుకే ప్రతి ఒక్కరు తమ ఆహారం లో రోజూ 2 నుంచి మూడు రకాల పండ్లు తీసుకోవాలని చెబుతారు.

ప్రకృతి మనకు అందించిన మరో వరం నోని..

పండ్ల గురించి మనలో చాలా మందికి ఎంతో కొంత అవగాహన ఉంటుంది. అయితే సీజన్‌ను బట్టి ప్రాంతాన్ని బట్టి అక్కడ లభించే పండ్లు ఆయా ప్రాంతాల ప్రజలు తమ ఆహారం లో తీసుకుంటారు. ఇపుడు వాణిజ్యం విస్తృతి పెరగటంతో దేశీయంగా లభించే పండ్లతో పాటు విదేశీ ఫలాలు మనకు అందుబాటులోకి వస్తున్నాయి. అయితే నోని పండు మన భారతదేశంలోనే పెరుగుతుంది. ఆరోగ్యానికి మేలు చేసే ఈ పండు మనకు ప్రకృతి ప్రసాదించిన వరంగా చెబుతారు. భారతదేశం సహా ఉష్ణమండల ప్రాంతాల్లో పెరిగే యీ నోని చెట్టు పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు , విటమిన్లు , ఖనిజాలు సంవృద్ధిగా ఉంటాయి. ఇవి రోగ నిరోధకశక్తిని మెరుగుపరుస్తాయి. ప్రాచీనకాలం నుంచి ఆయుర్వేదంలో ఈ పండ్లను వినియోగిస్తున్నారు. జ్యూస్ రూపంలో ఎక్కువగా దిన్ని తీసుకుంటారు. వాసన , రుచి కాస్త భిన్నంగా ఉన్నా ఇందులో ఉన్న ఔషధ గుణాల వలన ఈ పండు ఎంతో విలువైనదిగా ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

## మెరుపు సెంచరీతో ,,,,

### సచిన్ రికార్డును బద్ధలుకొట్టిన విరాట్ కోహ్లి

దేశవాళీ క్రికెట్ టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీ 2025-26లో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి ఆడుతున్నాడు. ఢిల్లీ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న కింగ్ కోహ్లీ.. బెంగళూరు వేదికగా బుధవారం (డిసెంబర్ 24) ఆంధ్ర జట్టుతో జరిగిన మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు. దాదాపు 130 స్ట్రైక్ రేట్‌తో 83 బంతుల్లో సూపర్ సెంచరీ (101 బంతుల్లో 131 పరుగులు) నమోదు చేశాడు. ఈ శతక ప్రదర్శనతో సరికొత్త రికార్డు క్రియేట్ చేశాడు విరాట్ కోహ్లి. దీంతో ఇప్పటివరకు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ తెందూల్కర్ పేరిట ఉన్న రికార్డును బద్ధలుకొట్టాడు.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆంధ్ర జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసింది. రిక్కీ బూయ్ (122) సెంచరీతో అదరగొట్టాడు. ఓపెనర్లతో సహా మిగతా బ్యాటర్లు ఫర్వాలేదనిపించారు. అయితే ఢిల్లీ బౌలర్లలో సమర్జీత్ సింగ్ ఒక్కడే ఐదు వికెట్లు తీయడం గమనార్హం. ఇక ప్రిన్స్ యాదవ్ 3 వికెట్లు పడగొట్టాడు. ఆంధ్ర నిర్దేశించిన భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ.. ఆరంభంలోనే తడబడింది. ఓపెనర్ అర్పిత్ రానా డకౌట్ అయ్యాడు. అనంతరం బరిలోకి దిగిన విరాట్ కోహ్లీ.. మరో ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్యతో కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. 114 పరుగుల వద్ద ప్రియాన్ష్ (74) పెవిలియన్ చేరడంతో.. మ్యాచ్‌ను తన కంట్రోల్‌కి తీసుకున్నాడు విరాట్ కోహ్లి. అనతరం విజృంభించాడు కింగ్ కోహ్లి. ధనాధన్ ఇన్నింగ్స్‌లో ఢిల్లీని విజయ తీరాలకు చేర్చాడు. అయితే ఈ సూపర్ సెంచరీతో అరుదైన రికార్డు సొంతం చేసుకున్నాడు విరాట్. లిస్టు-ఏ వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా 16,000 పరుగులు చేసిన క్రికెటర్‌గా రికార్డు నెలకొల్పాడు. కోహ్లి కేవలం 330 ఇన్నింగ్స్‌ల్లో ఈ మైలురాయిని అందుకోవడం విశేషం. గతంలో ఈ రికార్డ్ "గాడ్ ఆఫ్ క్రికెట్" సచిన్ తెందూల్కర్ పేరిట ఉండే. సచిన్ 391 ఇన్నింగ్స్‌లో 16 వేల పరుగుల మార్క్‌ను అందుకున్నాడు. కాగా, దాదాపు 15 ఏళ్ల తర్వాత మళ్లీ విజయ్ హజారే ట్రోఫీ ఆడుతున్న కోహ్లి ఈ రికార్డ్ సృష్టించాడు. కాగా, ఈ మ్యాచ్‌లో చేసిన సెంచరీ లిస్ట్-ఏ క్రికెట్‌లో 58వ శతకం కావడం గమనార్హం. గతంలో కూడా విజయ్ హజారే ట్రోఫీలో కోహ్లి పేరిట మంచి రికార్డు ఉంది. విరాట్ 13 మ్యాచుల్లో 68 సగటుతో 819 పరుగులు చేశాడు. ఇందులో 4 సెంచరీలు, 3 అర్ధ సెంచరీలు ఉన్నాయి. కాగా, న్యూజిలాండ్‌తో జరగబోయే వన్డే సిరీస్‌కు ముందు కింగ్ కోహ్లి ఇలా ఫామ్‌లోకి రావడం టీమిండియాకు మంచిపరిణామమే.




## 'బూమ్రా, పంత్ నాకు సారీ చెప్పారు'.. కోల్‌కతా వివాదంపై బవుమా క్లారిటీ

ఇటీవల దక్షిణాఫ్రికా ఇండియా పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. అందులో భాగంగా కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా భారత్, సౌతాఫ్రికా తొలి టెస్టు ఆడాయి. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా 30 పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్‌లో ప్రోటీస్ కెప్టెన్ తెంబ బావుమా.. టీమిండియా ప్లేయర్లు జస్‌ప్రీత్ బూమ్రా, రిషభ్ పంత్ వివాదం చర్చనీయాంశమైంది. దీనిపై క్రికెట్ అభిమానులు బూమ్రాపై విమర్శలు గుప్పించారు. తాజాగా ఈ విషయంపై స్పందించాడు తెంబ బవుమా. బుమ్రా, పంత్ తనకు క్షమాపణ చెప్పారని తెలిపాడు.కోల్‌కతా టెస్టులో బూమ్రా, పంత్ తన గురించి చేసిన వ్యాఖ్యల గురించి బవుమా క్లారిటీ ఇచ్చాడు. తనపై చేసిన కామెంట్ల విషయంలో బూమ్రా, పంత్ తనకు క్షమాపణ తెలిపారని చెప్పాడు. వాళ్లు సారీ చెప్పినప్పుడు.. ఎందుకు చెబుతున్నారో అర్థం కాలేదన్నాడు. అనంతరం ఈ విషయం తన మీడియా మేనేజర్‌తో మాట్లాడితేనే తెలిసిందని చెప్పాడు. అయితే గ్రౌండ్‌లో జరిగిన సంఘటనలను అక్కడే వదిలేస్తామని.. కానీ మైదానంలో ప్రత్యర్థి ప్లేయర్లు అన్న మాటలను మర్చిపోలేమని బవుమా అన్నాడు. అలాగని ఆ ప్లేయర్లపై ద్వేషం పెంచుకోలేమని చెప్పాడు. అలాంటి మాటలు మరింత మోటివేషన్ లాగా పనిచేస్తాయని చెప్పాడు. కాగా, ఈ టెస్ట్ సిరీస్‌లో 2-0 తేడాతో భారత్‌ను వైట్‌వాష్ చేసింది దక్షిణాఫ్రికా. అసలేంటి వివాదం..దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో బుమ్రా 13 ఓవర్లో ఆఖరి బంతిని బవుమాకు వేశాడు. షాట్ ఆడే క్రమంలో బాల్ బవుమా ప్యాడ్‌కు తగిలింది. దీంతో బౌలర్‌తో పాటు టీమిండియా ఫీల్డర్లు కూడా ఎల్బీడబ్ల్యూకు అప్పీల్ చేశారు. అంపైర్ మాత్రం అవుట్ ఇవ్వడానికి నిరాకరించాడు. దీంతో డీఆర్ఎస్ తీసుకునే విషయంలో బుమ్రా, వికెట్ కీపర్ పంత్ చర్చించుకున్నారు. అయితే బంతి బవుమా ప్యాడ్స్‌కు ఎత్తుగా తగిలిందని పంత్ చెప్పాడు. అందుకు బుమ్రా స్పందిస్తూ 'బౌనా భీ హై' అని అన్నాడు. అయితే 'బౌనా' అంటే మరుగుజ్జు అని అర్థం. బవుమా పొట్టిగా ఉండటంతో బంతి స్టంప్స్‌ను మిస్ అయ్యే అవకాశం ఉందని చెప్పడానికి బుమ్రా ఆ పదం ఉ పయోగించాడు. అయితే దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవ్వడంతో నెటిజన్లు బుమ్రాపై మండిపడ్డారు. కాగా, ఈ విషయంపై దక్షిణాఫ్రికా బ్యాటింగ్ కోచ్ యాష్‌వెల్ ప్రిన్స్ అప్పుడే స్పందించాడు. ఇలా జరగడం ఇదే తొలిసారని.. కానీ ఇప్పటివరకు డ్రెస్సింగ్ రూమ్‌లో ఎలాంటి చర్చ జరగలేదన్నాడు. ఇక్కడ జరిగిన దానివల్ల ఎవ్వరికీ పెద్దగా ఇబ్బంది కలగలేదని అనుకుంటున్నట్లు చెప్పాడు. అయితే బుమ్రా సారీ చెప్పడంతో ఈ వివాదానికి ఎండ్ కార్డ్ పడినట్లు అయింది.




Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at D.No: 465, Le Out No 2, Dodleru road, YSR Jagananna Colony, Krosuru, Guntur, Andhra Pradesh - 522410. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com